విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 06, మే 2025

ఎస్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్టీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు పోతినేని ప్రసాదు (60) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు, ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు, పీఆర్‌టీయూ, యూటిఎఫ్ నాయకులు సంతాపం తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నో సేవలందించిన ప్రసాదు మృతి విషయం తెలుసుకున్న ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి చాగలమర్రికి చేరుకుని నాయకుడి మృతికి సంతాపం తెలిపారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఎంఈవో అనురాధ, టిడిపి, వైకాపా నాయకులు సంతాపం తెలిపారు. ఎస్టీయూ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రస్తుతం మండలంలోని చెంచుగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విలువైన వృక్షాలు నరికివేత

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి కేసీ కెనాల్ ప్రధాన కాలువ కట్టపై, ఇరువైపులా ఉన్నటువంటి బలమైన వృక్షాలను అడ్డదిడ్డంగా నరికి వేస్తున్నారు. కేసీ కెనాల్ కాలువను పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారి, క్రింది స్థాయి సిబ్బంది కలప వ్యాపారులతో సిండికేట్‌గా మారి రంపం కోత మిషన్ల వారికి విక్రయించారన్న ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. అసలే మండుతున్న ఎండలు నిలువ నీడ లేక పశుగ్రాసం కోసం వెళ్లిన మూగజీవాలు తల్లడిల్లుతుంటే నీడనిచ్చే చెట్లను నరికి కలప కోత డిపోలకు విక్రయించడం ఏమిటని శిరివెళ్ల మండలం జీనపల్లె కోటపాడు మరియు కామినేని పల్లె గ్రామ రైతుల పేర్కొన్నారు. కేసీ కెనాల్ పర్యవేక్షణ అధికారి ఏయిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి వందల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి వృక్షాలను కాపాడుకుంటూ వచ్చిన అధికారులు రైతులు నేడు కేసీ కెనాల్ కాలువ వెంట ఉన్న వృక్షాలను నరికి వేయడం చూస్తూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోటపాడు కామినేని పల్లె గ్రామ వీఆర్వో వృక్షాలను నరికి వేసిన ప్రదేశాలకు వెళ్లి చూడగా అప్పటికే కొన్ని చెట్లు నరికి వేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేనిదే ఎవరే గాని చెట్లను నరికి వెదురు కోత మిషన్లకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

ఘనంగా కార్ల్ మార్క్స్ 207వ జయంతి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : సోమవారం జూపాడు బంగ్లాలోని సీపీఐ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ 207వ జయంతి కార్యక్రమాన్ని సీపీఐ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళు లర్పించి ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడు ప్రస్తుత జర్మనీలోని ట్రయర్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం, హెగెలియన్ తత్త్వశాస్త్రం చదువుకున్నారని యుక్తవయస్సులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని స్థితిలో, లండన్లో జీవితం గడిపాడని. లండన్లోనే మరో జర్మన్ ఆలోచనాపరుడైన ఫ్రెడెరిక్ ఏంగెల్స్‌తో కలిసి తన చింతన అభివృద్ధి చేసుకుం టూ, పలు పుస్తకాలు ప్రచురించాడని 1848 నాటి కరపత్ర మైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో వాటన్నిటిలోకీ సుప్రసిద్ధమైందని తదుపరి కాలపు మేధో, ఆర్థిక, రాజకీయ చరిత్రను అతని రచన ప్రభావితం చేసిందని ప్రపంచ చరిత్ర గమన నిర్దేశకుడు, కమ్యూనిస్టు ప్రణాళిక రూపకర్త ప్రపంచ విప్లవ కార్ల్ మార్క్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శ్రీరాములు, మాగబుల్ భాష, శీను, మధు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరి ంచి 11 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకు మారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆ ర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్య లను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరి ంచి నిషేధిత జాబితా నుండి 11మంది రైతులకు 32.71 ఎకరాల విస్తీర్ణంగల డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితా లో ఉన్న చుక్కల భూములు, 22 ఏ1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. వెబ్ ల్యాండ్ పోర్టల్‌లో అప్డేట్ చేయడంతో పాటు డీనోటిఫై పత్రాలు ఇచ్చిన నిషేధిత భూముల నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని, భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గత ఎనిమిది రోజులుగా నంద్యాల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందర రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ మంత్రి ఫరూక్ ఆహ్వానం మేరకు సోమవారం నంద్యాల టీడీపీ కార్యాలయం వద్దకు వచ్చి వారి సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రి ఫరూక్‌కు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు విన్నవించుకున్నారు. వారు మాట్లాడుతూ 2019నుం డి గ్రామీణ ప్రాంతాలలోని ఉపకేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని, గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో ప్రజారోగ్య వ్యవస్థ లను బలపరుస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఆరు సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేదని, జీతాల విషయంలో తీవ్ర నిరాశ వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఎదురైందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తున్న తరుణంలో మా సమస్యను కూడా పరిష్కరిస్తారని ఉద్దేశంతో మంత్రి ఫరూక్ ఆహ్వానం మేరకు (రాజ్ టాకీస్)కి వచ్చి వారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నిన్న ప్రభుత్వ కార్యకలాపాల రిత్య ప్రభుత్వ ఆసుపత్రి వైపు వెళుతుండగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల రిలే నిరాహార దీక్షను చూడడం జరిగిందని వెంటనే మా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవలసిందిగా కోరగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మంత్రి ఫరూక్‌కి కలిసి మాసమస్యను విన్నవించుకుంటామని తెలపడంతో వెంటనే నేను స్పందిస్తూ సమస్యలను తెలుపవలసిందిగా తెలియజేశారు. మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలనుపై అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, ఉర్దూ డిఐ అస్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలకు నీటి విడుదల

విశాలాంధ్ర - పాములపాడు : మండలంలోని వేంపెంట గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ కాలనీలలో ఖాళీగా ఉన్న బోర్లకు సర్పంచ్ వై.మాణిక్యమ్మ సోమవారం 7హెచ్‌పి కొత్త మోటర్లు వేసి కాలనీలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి సమస్య లేకుండా బ్రహ్మంగారిమఠం దగ్గర ఉన్న బోరుకు బీసీ,ఎస్టి కాలనీలకు, మసీద్ దగ్గర ఉన్న బోర్లకు కొత్త మోటార్ వేసి పైప్ లైన్ ద్వారా కుళాయిలకు పుష్కలంగా నీటిని విడుదల చేశారు. నిధుల కొరత ఉన్నా కూడా మండలంలో పెద్ద గ్రామమైన గ్రామనాయకులైన అది ఎంపిటిసి లక్ష్మీకాంత రెడ్డి, ఖమ్మం మోహన్ గౌడ్ వార్డు మెంబర్ గంటా రమేష్,వైస్ దానయ్య, కార్యకర్తలతో, గ్రామ ప్రజలతో కలిసి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కారం చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నమనీ ఆమె తెలిపారు. గ్రామ సమస్యలను నిరంతరం పర్యవేక్షించి వాటిని పరిష్కరిస్తుండడంతో గ్రామ నాయకులను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించడం ఎంతో గర్వకారణం అన్నారు. వార్డు మెంబర్లు మూల. లెనిన్ బాబు, నెత్తికొప్పుల లింగన్న, బాలస్వామి, ఆదిరెడ్డి, గంటా.మధు సుధాకర్, ధర్మవరం మల్లికార్జున నాయుడు, లక్ష్మణ్ నాయక్, శంకర్ రాములు, దుర్గయ్య, స్వామన్న నాయక్, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ.. నలుగురికి గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగల్లపాడు గ్రామ సమీపంలో 40వ జాతీ య రహదారిపై హైదరా బాదు నుండి కడప వైపు వెళ్తున్న కారు ప్రమాద వశాత్తు డివైడర్ను ఢీకొని రహదారికి అటువైపు వెళుతున్న మరో కారును ఢీకొన్న ఘటన సోమ వారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయ పడ్డారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు హైదరా బాదు నుండి కడపకు ఆరుగురు కుటుంబ సభ్యులు కారులో వెళ్తూ ఉండగా నగళ్ళపాడు సమీపంలో ప్రమాదవశాత్తు డివైడర్ను ఢీకొని అటువైపు రహదారిలో కర్నూలు వైపు వెళుతున్న మరో కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో అచ్యుత రెడ్డి, శ్రీకాంత్, సరిత, వీరేంద్ర, తేజశ్వనిలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని టోల్ ప్లాజా అంబులెన్స్ నందు ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించారు.తీవ్రంగా గాయ పడ్డ శ్రీకాంత్,సరిత,తేజశ్వనిలను మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల వైద్యశాలకు తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలమునకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పాణ్యం : రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కల్లాలలో ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతున్న రైతులకు,ప్రజలకు ఇచ్చిన ఏహామీని నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులను సబ్సిడీపై రైతులకు అందించడం జరిగిందన్నారు.రైతులకు రైతు భరోసా, పంట నష్ట పరిహారం,తల్లికి వందనం మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ప్రజలలో విశ్వాసం కోల్పోయిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కూటమి ప్రభుత్వంపై రైతులు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, వైసిపి నాయకులు మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, జయ చంద్రారెడ్డి, సద్దల చంద్రశేఖర్ రెడ్డి, వీరయ్య స్వామి, శ్రీనాథ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన బోరుకు భూమి పూజ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పురపాలక సంఘం పరిధిలోని 4వవార్డులో సోమవారం నూతన బోరుకు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎంఏ.రషీద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, సరోజమ్మ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో నీటి కొరత ఏర్పడకుండా నూతన బోరును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలోని కేసి కెనాల్ కాంపౌండ్‌లోని మైనర్ ఇరిగేషన్ ఆఫీస్ భవనంలో అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్స కోసం రావడం జరుగుతుందని, రక్తం దొరకక ఏఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నేతృత్వంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమని మంత్రులు ఫరూక్, బీసీలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి చేరువలో ఉంటుం దనే ఉద్దేశంతో సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చెంచులకు, మత్స్యకారులకు ఎన్నో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, డిజాస్టర్‌పై శిక్షణా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయ డానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఇఓ జనార్దన్ రెడ్డి, హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్ల, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఖలందర్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, జాయింట్ సెక్రటరీ మమతా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, నాగ శేషయ్య, మద్దిలేటి, నాగరాజు, చైతన్య, యాకూబ్, సురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వజ్యుత్సవంలో భాగంగ రెండవ రోజు సోమవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ ఎల్లాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం, సాయంత్రం కుంకుమార్చన కన్నుల పండగ జరిగింది. శివపార్వతుల కళ్యాణంలో అద్దగాల సుబ్రహ్మణ్యం దంపతులు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్, ఆర్యవైశ్య సంఘం తరఫున ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో 250మంది మహిళలకు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం యువజన నాయకుడు కర్నాటి అభిలాష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

రసాయన రహిత ఉత్పత్తులను అందించాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రసాయన రహిత ఉత్పత్తులను అందించాలనీ తహశీల్దార్ భారతి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో రాచెర్ల, మెట్టుపల్లి, బావిపల్లి, యూనిట్ల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు, ఆకుకూరలుతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ తహశీల్దార్ భారతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయన్ని ఇలాగే కొనసాగించాలనీ ప్రజలకు రసాయన రహిత ఉత్పత్తులను అందించి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలనీ ఇలాంటి ఆకుకూరలు ప్రజలకు ఆరోగ్యకరంగా ఉంటాయని ఆమె సూచనలు ఇచ్చారు. ప్రజలు సాధ్యమైనంతవరకు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. యూనిట్ ఇన్చార్జ్‌లు, ఐసీఆర్పీలు, రైతులు, ఇంటర్న్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్చాలి

విశాలాంధ్ర-డోన్ : షాది ఖాన్ పక్కన ఉన్న నూతన భవనంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు అన్నారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో డోన్ సబ్ రిజిస్టర్ అధికారికి డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని షాది ఖాన్ పక్కన ఉన్న నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ భవనంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మండల కార్యదర్శి బి. నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ కె రామ్మోహన్ కలసి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం ను స్కిల్ డెవలప్మెంట్ భవనంలోకి మార్చాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని,అయితే అక్కడ రిజిస్టర్ కార్యాలయం పెడితే రైతులకు వ్యాపారస్తులకు కొనేవాళ్ళకు అమ్మే వాళ్లకు రిజిస్టర్ కార్యాలయానికి పోవడానికి తిరిగి రావడానికి రవాణా ఖర్చులు తోపాటు భద్రత గల ప్రాంతంగా ఉండాలని డబ్బులు లక్షల లక్షల దగ్గర పెట్టుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయంరావాలంటే చాలామంది భయంగా వచ్చేవారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దూరములో సబ్ రిజిస్టర్ కార్యాలయం పెడితే ఇంకా ఇబ్బందిలకు గురవుతున్నారని ప్రజానీకం చాలా ఇబ్బందిగా ఉందని ఆందోళన చెందుతున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ వంక వాగు పరంబోకు భూమిలో ఉన్నదని, దానికి కొందరు నాయకులు వారి స్వలాభం కొరకు తరలించాలని కోరుతున్నారన్నారు. షాది ఖాన్ దగ్గర నూతనంగా ఏర్పాటు అయిన భవనంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు అనుకూలంగా సౌకర్యంగా ఉంటాదని వారన్నారు ఎక్కడోఆ సౌకర్యం చోట ఏర్పాటు చేయాలని ఆలోచన విధానాన్ని విరవించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులాపురం జయరాముడు, రామకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.35 వేలు నిర్ణయించాలి

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనంగా రూ.35వేలు నిర్ణయించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రఘురాం మూర్తి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీ యూసీ జాతీయ సమితి పిలుపుమేరకు సోమవారం ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు, కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రఘురాంమూర్తి మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కాంట్రాక్టు కార్మికులు జీవితాలను నెట్టుకొస్తున్నారని వారికి కనీస వేతనంగా రూ.35వేలు ప్రభుత్వం ప్రకటించాలని, లేబర్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు. సుశీలమ్మ. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి రంజిత్. ఆర్టిసి స్వీపర్ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు. ఆశీర్వాదమ్మ. మరియమ్మ కార్మికులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పాండురంగ స్వామి దేవాలయ చైర్మన్ గుద్దేటి గుండయ్య అలియాస్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పాండురంగ విశేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రజలందరూ పాల్గొని రంగ రంగ వైభవంగా నిర్వహించాలని ఆయన అన్నారు.

ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షకుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆరోగ్య కార్యకర్తలను ఆరోగ్య పర్యవేక్షకుల విధుల పైన వారి యొక్క విద్య పైన జీతభత్యాల పైన అవగాహన రహితంగా మాట్లాడడం ఖండిస్తున్నామని సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కొట్టాల చెరువు ఆరోగ్య కేంద్రం నందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుయేటర్ ధనలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు మాలిక్ భాష, సరోజమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొట్టాల చెరువు ఆరోగ్య కార్యకర్త కల్పలత, రవణమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని స్వాంతన చిన్న పిల్లల వైద్యశాలలో ఈనెల 7న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చిన్న పిల్లల వైద్యులు సురేంద్ర నాథ్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు డాక్టర్ ఎన్‌జే సాయి సుజిత్ రెడ్డి ఆళ్లగడ్డ స్వాంతన మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో ఈనెల 7న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్యాస్‌కు సంబంధించిన పేగు క్యాన్సర్, లివర్ క్యాన్సర్, కడుపులో నొప్పి అల్సర్, గాల్ బ్లాడర్ రాళ్లు, హెర్నియా సమస్యలు, మలంలో రక్తం పడడం, రక్తపు వాంతులు, ఊబకాయం, పాంక్రియాస్ వాపు, లివర్ ఫెరోసిస్ తదితర వాటికి సంబంధించి వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ, ఆళ్ళగడ్డ శాసన సభ్యులు భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాల ఆవరణంలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి పాల్గొని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జాబ్ మేళాకు 14 ప్రైవేటు కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 321 మంది పాల్గొనగా 152 మంది ఉద్యోగానికి ఎంపిక అయ్యారని అనంత కళాశాల కరస్పాండెంట్ అనంతరామ సుబ్బారెడ్డి తెలియజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 06, మే 2025

మావోయిస్టులతో చర్చలు జరపాలి: కర్నూలు శాంతి కమిటీ

- సైన్యాన్ని ఉప సంహరించుకోవాలి
- కాల్పుల విరమణ పాటించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ప్రభుత్వం తక్షణమే కాల్పుల విరమణ పాటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కర్నూలు జిల్లా ప్రజలు, ప్రజా సంఘాల శాంతి కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం శాంతి కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి రాజ శేఖర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని, ప్రభుత్వం మావోయిస్టుల పేరుతో చేస్తున్న దాడులలో అమాయక ఆదివాసీలు బలై పోతున్నారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో 24 వేల మంది సైన్యంను దింపి కర్రెగుట్టల్లో మావోయిస్టులే లక్ష్యంగా దాడులు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణమే కాల్పుల విరమణ పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ, ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధం పేరిట గత జనవరి నుండి ఇంత వరకు ఐదు వందల మంది ఆదివాసీలు, మహిళలకు బలి తీసుకున్నదని, రాజ్యాంగ హక్కులు అందరికీ సమానంగా వర్తిస్తాయని, కర్రె గుట్టలపై వున్న ఇరవై వేల మంది సైనిక బలగాలను వెనక్కు తీసుకుని, శాంతి చర్చలకు చొరవ చూపాలని సూచించారు. ప్రజా అభ్యుదయ సంస్థ నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మధ్య భారతంలోని అడవుల్లో నున్న అపార సహజ వనరులను కార్పోరేట్లకు కట్టబెట్టడానికి బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలపై, వారికి అండగా ఉంటున్న మావోయిస్ట్ ఉద్యమ కారులపై దాడులు చేస్తూ వుందని, అడవులను నిర్మూలిస్తూ ఉందని, అన్ని ప్రజాస్వామిక శక్తులు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కర్నూలు జిల్లా పౌరహక్కుల సంఘం కార్యదర్శి అల్లా బకష్ మాట్లాడుతూ, దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలను నిలిపివేసి, శాంతి చర్చలు చేస్తున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సొంత ప్రజలపై యుద్ధం చేస్తూ వుందని, మేధావులు కోరినట్లుగా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న మాట్లా డుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజ నాలకోరకే పనిచేస్తూ ఉందని, ఇది దేశ ప్రజల సంక్షేమానికి భంగకరమని విమర్శించారు. రాయలసీమ విద్యా వంతుల వేదిక కన్వీనర్ భాస్కర రెడ్డి, డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు మాట్లాడుతూ మధ్యభారతంలో కార్పొరేట్ సంస్థలు ఇప్పటికే లక్షలాది

ఎకరాల అడవులను నిర్మూలిస్తున్నాయని, ముందు ముందు పర్యావరణ విధ్వంసం జరుగు తుందని, మధ్య భారతంలోని అడవులను, ఆదివాసీలను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందని పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీ, నిరసన కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రదానకార్యదర్శి శ్రావణి, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, వెంకటేశ్వ రమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీని వాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సోమన్న, షాబీర్‌బాష, సీపీఐ, సీపీఎం, పీఓపీ, సీపీఐఎంఎల్ న్యూ డెమో క్రసీ, పౌరహక్కుల సంఘం, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా కారల్ మార్క్స్ 207 జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : ప్రపంచ మేధావి కమ్యూనిస్టు మహోపాధ్యాయ కారల్ మార్క్స్ 207 జయంతి వేడుకలు సీఆర్ భవన్ నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే రాచరిక పాలన నుండి పెట్టుబడిదారుల కబంధహస్తాల నుండి కార్మిక రాజ్య స్థాపన ఏ విధంగా చేయాలో కార్మిక శక్తులు ఉపయోగించుకొని పెట్టుబడి దారులు ఏ విధంగా లాభాలు పొందుతున్నారో ప్రపంచ దేశాలకు కళ్లకు కట్టినట్టు తెలియజెప్పే విధంగా దాస్ క్యాపిటల్ రచించి కార్మిక రాజ్య స్థాపన కాంక్షించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. కారల్ మార్క్స్ రచించిన గ్రంథాల ఆధారంగా రష్యాలో సోషలిస్టు రాజ్య స్థాపన సాధించడం జరిగిందన్నారు. అంతటి గొప్ప మహనీయుని స్మరించుకోవడం ప్రపంచ మానవుల బాధ్యతాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కుమారు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ బాష, విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, నగరనాయకులు సులోచనమ్మ, మునెమ్మ, వెంకటేశ్వరమ్మ, సీపీఐ నగర నాయకులు రామాంజనయులు, లింగప్ప, ప్రసాద్, కళాఖర్ పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, రీఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి సత్యనారాయణ, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

గడ్డం నాగరాజ్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -ఆలూరు: ఆలూరు గ్రామానికి చెందిన గడ్డం నాగరాజు మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆదివారం గడ్డం నాగరాజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి సోమవారం గ్రామానికి చేరుకొని ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ భాస్కర్, వరుణ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-గూడూరు: ఐకమత్యంతోనే గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని డీసీసీబీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు డి.విష్ణు వర్ధన్ రెడ్డి నేతలు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం గూడూరు మండలం ఆర్.ఖానాపురం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు కర్నూల్లో డి.విష్ణు వర్ధన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. డి.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారులచే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఖానాపూరం సర్పంచ్ మునిస్వామి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు సుమన్ బాబు, మన్యంకొండ, సోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాన్సుల స్టూడియో ప్రారంభించిన టీజీ



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని ప్రకాష్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిథం సీనియర్ వైద్యులు డాక్టర్ కన్నా, వీరేంద్ర, స్టూడియో నిర్వాహకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో రితం డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే అవకాశం ఉందని వివరించారు. సంస్థ నిర్వాహకులకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం

విశాలాంధ్ర - కోడుమూరు: మండలంలోని అనుగొండ, ఎర్రదొడ్డి, చిల్లబండ గ్రామాలలో పొగాకు సాగుచేసిన రైతుల నుంచి పొగాకు పంట కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి ఎన్.రవి ప్రకాష్ తెలిపారు. సోమవారం రైతు సేవ కేంద్రం సిబ్బందితో కలిసి మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి, వారి దగ్గర ఉన్న పొగాకు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఏ రకం వెరైటీ, కంపెనీ అగ్రిమెంట్ ఉన్నదా, లేదా అనే అంశాలపై రైతులతో మాట్లాడారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం వారి సూచనల మేరకు పొగాకు అమ్ముకోకుండా మిగిలిపోయిన రైతుల జాబితాను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపనట్లు చెప్పారు. అనుగొండ, ఎర్రదొడ్డి, చిల్లబండ గ్రామాలలో దాదాపు 50మంది పొగాకు పండించిన రైతుల వద్ద కంపెనీలు కొనుగోలు చేయని దాదాపు 700 క్వింటాల పొగాకు పంట మిగిలి ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు అందరి రైతుల నుంచి కొనుగోలు చేయుటకు జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతుల జాబితాను తయారుచేసి

ఉన్నతాధికారులకు పంపేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. రైతుల నుంచి ప్రభుత్వం పొగాకు పంటను కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చామన్నారు.

కనీస వేతనం రూ.35 వేలు నిర్ణయించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.35 వేల నిర్ణయించాలని, లేబర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రతినెల ఒకటవ తేదీ జీతం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్.ము నెప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నగర అధ్యక్షులు బి.వెంకటేష్, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి నుద్దేశించి ము నెప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా కార్పొరేట్లకు పన్నులలో రాయితీలు ఇస్తూ ,బ్యాంకు అప్పులను రద్దు చేస్తూ, ధనవంతులను మరింత ధనవంతులుగా, కార్మికులను మరింత పేదవారుగా చేసే ఆర్థిక విధా నాలను అవలంబిస్తుందని విమర్శించారు.కేంద్ర కార్మిక శాఖ మంత్రి కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి నప్పటికీ ఎక్కడ రూ.26 వేలు అమలు కావడం లేదన్నారు. ఆర్థిక శాస్త్రవేత్త అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం ఓ కుటుంబం జీవించడానికి ప్రస్తుతం ఉన్న పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యా, వైద్య, ఆరోగ్యం లెక్క కడితే నెలకు రూ.35 వేలు కనీస వేతనం నిర్ణయించాలన్నారన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో ఉన్న కార్మికులకు గత పది సంవత్సరాల నుండి వేతనాలు సవరణ జరగకపోవడం వల్ల లక్షల రూపాయలు కార్మికులు నష్టపోతున్నారని, కాంట్రాక్టర్లు పెట్టుబడిదారులు లాభపడుతున్నారని కార్మికుల శ్రమను దోచుకుంటు న్నారని వారు ఆవేదన చెందారు. తక్షణమే లేబర్ బోర్డులు ఏర్పాటు చేసి కార్మికులకు జీతాలు చెల్లించని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయని కాంట్రాక్టర్ల పైన, యాజ

మాన్యాలపై సంస్థల పైన ఇన్స్పెక్షన్ చేసే అధికారాన్ని కార్మిక శాఖ అధికారులకు కల్పించాలన్నారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.ఈశ్వర్, నాగరాజు, జయరాం రెడ్డి, బి.నల్లన్న, కృష్ణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రణీత్, మధు, సురేష్, రాజు మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, నాగేంద్ర, సురేష్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమీజా బీ, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషకు వినతిపత్రం అందచేశారు.

వైఎస్ షర్మిల పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈ నెల 11న కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని బాష మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో షర్మిల పర్యటనల్లో భాగంగా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు 90 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సిద్ద లింగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకటరామి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీ ఏ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీ చేసిన సబ్సిడీ విత్తనాలు నాణ్యత లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కైనా పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాలను 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు నెట్టికంటయ్య, గుండు బాష, మాదన్న, మద్దిలేటి, హనుమన్న పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి: ఏఐటీయూసీ



విశాలాంధ్ర - పెద్దకడబూరు: కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, సీపీఐ కమిటీ సభ్యులు రాజు, మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, సీనియర్ నాయకులు ఇస్మాయిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ హాజరయ్యారు. సీనియర్ నాయకులు ఇస్మాయిల్ ఇంటి నుండి ర్యాలీగా వచ్చి బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఇస్మాయిల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, ఇర్ఫాన్ పటేల్, నాగేంద్ర, నాగేష్, షేక్షావలి, రాజు, హనుమంతు, చేదు నాగరాజు, సర్దాజ్ పటేల్, అడివప్ప, నర్సింహులు, తిక్కన్న, రంగప్ప, రాముడు, రెక్కల గిడ్డయ్య, పటేల్ పాల్గొన్నారు.

దీపారాధనకు నూనె విరాళం

విశాలాంధ్ర-గూడూరు: పట్టణ కేంద్రంలోని శ్రీ తిమ్మగురుడు స్వామి ఆలయానికి దీపారాధన కోసం గూడూరుకు చెందిన భక్తులు 30 లీటర్ల పూజ నూనెను విరాళంగా అంద జేశారు. సోమవారం తిమ్మ గురుడు స్వామి ఆలయంలో పట్టణానికి చెందిన భక్తులు పూసల ఎల్లప్ప కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు నూనెను అందజేసి తిమ్మగురుడు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. విరాళాలు అందజేసిన భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కోఆప్షన్ సభ్యులు, ఆలయ మాజీ చైర్మన్ పుట్టపాశం రామాంజనేయులు, ఎస్ఈ భాస్కర్, సింగాని రాముడు, పి.కృష్ణ, గిడ్డయ్య, ఆలయ పూజారులు పరమేశు, నూనె విరాళ దాతలు మద్దిలేటి, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగెలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని: పట్టణంలో రైల్వే గేట్ పక్కనున్న సాయి నగర్ కాలనీలో నిరుపేద కుటుంబాలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్నారని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలం చెందారని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బెల్దార్ రాముడు అధికారులపై మండిపడ్డారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాటికి విద్యుత్ తీగలు అమర్చడంలో విద్యుత్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చెందారని ఇంటి అవసరాల కొరకు కరెంటు మీటర్ కావాలంటే దాదాపు 100 మీటర్ల వరకు సర్వీస్ వైర్ తీసుకుని అక్కడక్కడ కర్రల సహాయముతో విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారని, రాబోయే రోజులలో అధిక వర్షాల వల్ల అధిక ఈదురుగాలుల వల్ల సర్వీస్ వైర్లు తెగి అక్కడ నివసిస్తున్న ప్రజలకు ప్రాణనష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వినత పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోపాల్ ఈరమ్మ రేణుకమ్మ లక్ష్మి ముత్యాలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

రైతు సంఘం నేతపై దాడి సిగ్గు చేటు..

విశాలాంధ్ర - కర్నూలు : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముజఫర్ నగర్ పట్టణంలో అఖిల భారత రైతు నేత రాకేష్ తికాయత్‌పై మితవాద, హిందూ మూకలు దాడి చేయడం చాలా హేయమైన సిగ్గుచేటైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం సోమవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా నిరంతరం రైతుల సమస్యల పరిష్కారానికి పోరాడే మహా వ్యక్తి రైతుల కోసం పోరాడుతుంటే మితవాద శక్తులు హిందూ శక్తులు సహించలేక పోతున్నాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు కొరకు పోరాడాల్సింది పోయి లేదా వారి ఉద్యమాలకు సంఘీభావం తెలియ చేయాల్సింది పోయి, ఉద్యమ నేతలపై దాడి చేయడం దారుణమన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేస్తుంటే ఉద్యమ నాయకునిపై దాడి చేయడం అంటే భారతదేశ రైతాంగం పై దాడి చేయడమే అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, లేదా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఏమాత్రం చొరవ చూపడం లేదన్నారు.

మురుగు కాలువల్లో పూడికతీత పనులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగర వ్యాప్తంగా ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి పైగా ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కోడుమూరు కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ ఆఫిసర్ డాక్టర్ రఘు సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకుంటె వ్యాధులు రాకుండ నివారించ గల సులభమైన మార్గమని తెలిపారు. వైద్యులు మాదన్న, ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప, పర్యవేక్షకులు ఉమా బాయి, ఆరోగ్య కార్యకర్త సువర్ణ, మగ ఆరోగ్య కార్యకర్తలు జయకుమార్, కిరణ్ కుమార్ సింగ్, ఆశా కార్యకర్తలు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

ఈశ్రమ్ కార్డులు పొందేలా కృషి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ తెలిపారు. సోమవారం నాడు న్యాయ సేవా సదన్ నందు ఆశ వర్కర్స్‌కు ఈ శ్రామ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శ్రామ్ కార్డుల వల్ల లభించే ఉపయోగాలను కార్మికులకు తెలియజేసి వారు ఈ శ్రామ్ కార్డులు పొందేలా కృషి చేయాలని కోరారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతి కళ మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ లోని అందరు ఆశ వర్కర్స్ ఈ శ్రామ్ కార్డ్స్ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ లీగల్ ఆఫీసర్ సుమలత పాల్గొన్నారు.

ఉచిత విద్య దరఖాస్తుల గురించి తెలపాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్లు కల్పించాలని జిల్లా విద్యాధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనలకు అనుగుణంగా సీట్లు కేటాయించాలన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వివరాలను ఎప్పటికప్పుడే తెలియజేయాల్సిందేనన్నారు. ఉచిత విద్యకు దరఖాస్తులు ప్రారంభం అయిన నేపథ్యంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు విద్యాహక్కు చట్టం నిర్దేశించిన విధంగా ప్రైవేటు అన్ఎయిడెడ్ పాఠశాలలలో, 2025-26 విద్యా సంవత్సరానికి, 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్‌లు మే 2 నుండి ప్రారంభం అయ్యాయన్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 19 వరకు కొనసాగుతుంది. ప్రారంభం రోజున ఆశించిన మేరకు విద్యా ర్థుల నుంచి రిజిస్ట్రేషన్ జరుగలేదని, జిల్లా వ్యాప్తంగా ఉన్న మండ లాల ఎంఈఓలు పర్యవేక్షణాధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

ఆర్టీసీ ఎండీ మొండివైఖరిని నిరసిస్తూ నిరసన

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఏపీఎస్ఆర్టీసీ ఎండీ మొండివైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపో నందు రీజనల్ సహాయ కార్యదర్శి ఎన్‌పీఎం సాహెబ్ అధ్యక్షతన డిపో అధ్యక్ష, కార్యదర్శులు, ఎస్ఎం రఫీక్, ముస్తాక్ అహ్మద్ గ్యారేజీ కార్యదర్శి కె.వి భాస్కర్ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి ఎంఎల్ రెడ్డి, డిపో ప్రచార కార్యదర్శులు బజారప్ప, సహాయ కోశాధికారి కె.తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఆర్టీసీ డ్రైవర్ల అక్రమ సస్పెన్షన్‌లు వెంటనే ఆపాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికుల అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్, ఆర్టీసీ డిపో సెక్రెటరీ వై. డి.ఆర్. స్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహాశీల్దార్ శ్రీనివాసులు కు నందికొట్కూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి రూ. 300 నుండి రూ.400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్‌లు ఎత్తివేయాలి అన్నారు. నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రమోషన్‌లు వెంటనే కార్మికులకు ఇవ్వాలన్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు అనారోగ్య సేవలకు పూర్తి జీతం చెల్లించాలన్నారు. ఆన్‌కాల్ డ్రైవర్ల జీతాలు వెంటనే పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీ రత్నం, డిబి నారాయణ, హనీఫ్, ఏ.నారాయణ, నరేష్, సిసిఎస్ డెలిగేట్ రామస్వామి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కలమందలపాడు చెరువును టీఎంసీతో సాగునీటిని నింపాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మిడుతూరు మండలం కలమందలపాడు చెరువుకు హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువ ద్వారా ఒక టిఎంసి సాగునీటితో నింపాలని అందుకు అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి అన్నారు. సోమావారం అయన వైఎస్ఆర్సిపి మండల నాయకులు మరియు రైతులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక టిఎంసి నీటితో చెరువును నిర్మిస్తే ఎలాంటి భూసేకరణ అవసరం ఉండదని, ఉన్న చెరువును పటిష్టం చేస్తే సరిపోతుందన్నారు. జలకనూరు, పారుమంచాల, తిమ్మాపురం, నారవారిపల్లె చెరువులకు సాగునీరు నింపవచ్చని, తద్వారా 20 గ్రామాలకు సుమారు 10 వేల ఎకరాలు మాగాణి భూములుగా మార్చవచ్చన్నారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడులు రైతు సంక్షేమం దృష్ట్యా మిడుతురు మండలం చెరువులకు సాగు నీరు అందించేందుకు దృష్టి సారించాలని కోరారు. ఏపీఐఐసి 4 వేల ఎకరాలపై నందికొట్కూరు నియోజవర్గ వాసులకు మాత్రమే హక్కు ఉంటుందని మిడుతురు మండలం పరిధిలోని పైపాలెం గ్రామ పొలిమేర్లలో సుమారు 4 వేల ఎకరాల ప్రభుత్వ భూములను తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ఏపీఐఐసికి ప్రభుత్వ ఉత్తర్వులతో బదలాయించడం జరిగిందని తెలిపారు. ఈ భూములపై హక్కు నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలకు మాత్రమే ఉంటుందని అయన తెలిపారు. అయితే బడా కంపెనీలు ఈ భూములపై కన్నేసి ఉందని, వీటిని ప్రభుత్వం కాంపెనీలకు అప్ప చెప్పరాదని అలాచేస్తే వ్యతిరేస్తామన్నారు. ఈయనతోపాటు నందికొట్కూర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వ చిన్న మల్లారెడ్డి, చింతలపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలో ఇల్లులేని నిరుపేదలు ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల ఇళ్ల పట్టాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో నిరుపేదల ఇళ్ల పట్టాల అంశంపై జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డీవో నరసింహులు నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, బనగానపల్లె మండల తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లి పట్టణంలో దాదాపు 3500 నుంచి 4 వేల మంది నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పేదలకు పట్టాలు ఇచ్చేందుకు వీలుగా ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

రైతు సంఘం నేతపై దాడి సిగ్గు చేటు..

విశాలాంధ్ర - కర్నూలు : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముజఫర్ నగర్ పట్టణంలో అఖిల భారత రైతు నేత రాకేష్ తికాయత్‌పై మితవాద, హిందూ మూకలు దాడి చేయడం చాలా హేయమైన సిగ్గుచేటైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం సోమవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా నిరంతరం రైతుల సమస్యల పరిష్కారానికి పోరాడే మహా వ్యక్తి రైతుల కోసం పోరాడుతుంటే మితవాద శక్తులు హిందూ శక్తులు సహించలేక పోతున్నాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు కొరకు పోరాడాల్సింది పోయి లేదా వారి ఉద్యమాలకు సంఘీభావం తెలియ చేయాల్సింది పోయి, ఉద్యమ నేతలపై దాడి చేయడం దారుణమన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేస్తుంటే ఉద్యమ నాయకునిపై దాడి చేయడం అంటే భారతదేశ రైతాంగం పై దాడి చేయడమే అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, లేదా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఏమాత్రం చొరవ చూపడం లేదన్నారు.

మురుగు కాలువల్లో పూడికతీత పనులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగర వ్యాప్తంగా ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి పైగా ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కోడుమూరు కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ ఆఫిసర్ డాక్టర్ రఘు సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకుంటె వ్యాధులు రాకుండ నివారించ గల సులభమైన మార్గమని తెలిపారు. వైద్యులు మాదన్న, ఆరోగ్య విస్తరణ అధికారి నరసప్ప, పర్యవేక్షకులు ఉమా బాయి, ఆరోగ్య కార్యకర్త సువర్ణ, మగ ఆరోగ్య కార్యకర్తలు జయకుమార్, కిరణ్ కుమార్ సింగ్, ఆశా కార్యకర్తలు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

ఈశ్రమ్ కార్డులు పొందేలా కృషి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ శ్రామ్ కార్డులు అందేలా కృషి చేస్తున్నామని శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ తెలిపారు. సోమవారం నాడు న్యాయ సేవా సదన్ నందు ఆశ వర్కర్స్‌కు ఈ శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శ్రామ్ కార్డుల వల్ల లభించే ఉపయోగాలను కార్మికులకు తెలియజేసి వారు ఈ శ్రామ్ కార్డులు పొందేలా కృషి చేయాలని కోరారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతి కళ మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ లోని అందరు ఆశ వర్కర్స్ ఈ శ్రామ్ కార్డ్స్ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ లీగల్ ఆఫీసర్ సుమలత పాల్గొన్నారు.

నియోజకవర్గ కమిటీలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 18నాటికి రాష్ట్ర కమిటీలు మినహా మిగతా అన్ని కమిటీలను పూర్తిచేయాలని ఆదేశాలతో నంద్యాల టీడీపీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో నంద్యాల టీడీపీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ భేటీ అయ్యారు. అనంతరం పలు కమిటీల మీద వారు ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా నంద్యాల టీడీపీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీల గురించి చర్చించడం జరిగిందన్నారు. దాదాపు 70 శాతం కెఎస్ఎస్ సహా వార్డు కమిటీలను పూర్తి చేయడం జరిగిందన్నారు. మరో రెండు, మూడు రోజులలో 100శాతం కెఎస్ఎస్‌ను పూర్తి చేస్తామని తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎంసీపీ సీహెచ్ఓ ఉద్యోగులు సమ్మెలోకి దిగారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ఎన్జీవో సంఘం అసోసియేట్ అధ్యక్షులు దస్తగిరిరెడ్డిని సోమవారం కలిసి వారి సమస్యలను ఆయనకు వివరించి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా హెచ్ఆర్ఏ ఇవ్వడం లేదని, వేతనంలో 10శాతం కలిపి అదనంగా ఇవ్వాలని తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని దస్తగిరి రెడ్డికి వివరించారు. వారి సమస్యలను సిఎఫ్ డబ్ల్యూ కార్యాలయంలో అధికారుల దృష్టికి, రాష్ట్ర ఎన్జీవో సంఘానికి తెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షులు నాగార్జున రెడ్డి, సిహెచ్ఓ ఏపీ ఎంసీపీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అశోక్, సాయి ప్రణీత్, మనీషా, పద్మజ, జ్యోతి,సల్మా, బ్రహ్మ తేజ, విమల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు: పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సోమవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అభినందించారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో కొత్తపల్లిలోని శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్ నందు పదో తరగతి ఫలితాలలో బోరెడ్డి ప్రవళిక 582 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. 574 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో బోరెడ్డి దీపిక, 555 మార్కులతో మండల తృతీయ స్థానంలో నరాల ఉషశ్రీ లు నిలిచారు. విద్యార్థులకు ఎమ్మెల్యే జయసూర్య మేమెంటోలు అందచేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, రీఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మార్గదర్శుల జాబితాను సిద్ధం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పీ4 సర్వే ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శికులను అన్వేషించి మండలాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభివృద్ధి అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు పీ4 (ప్రజా-ప్రైవేట్- ప్రజల భాగస్వామ్యం) సర్వే ద్వారా మండలాల వారీగా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని చేయూత నిచ్చేందుకు మార్గదర్శికులను గుర్తించాలన్నారు. ఇప్పటి వరకు 458 మంది మార్గదర్శకులను మాత్రమే గుర్తించారని, మండలాల వారీగా సంపన్న కుటుంబాల మార్గదర్శకులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 26,139 మంది ఇళ్లు లేని నిరుపేదలున్నారని, ఇప్పటివరకు 12,651 ఇళ్లకు మాత్రమే పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేశామని, మండలాల వారీగా సంబంధిత లబ్దిదారుల డేటాను తీసుకొని పొసెషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

క్రియాశీల సభ్యుడికి రూ.5 లక్షల భీమా సాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసుల నాగేంద్ర ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రమాద బీమాను జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 5 లక్షల రూపాయలు బీమా ఆర్థిక సహాయాన్ని నాగేంద్ర భార్య లక్ష్మీకి రూ.5 లక్షలు అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. దుర్వేసుల నాగేంద్ర భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకొని ప్రమాదంలో మృతి చెందినందుకు రూ.5 లక్షలు తమ కుటుంబ సభ్యులకు అందించినందుకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి, ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబుకి, ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్యకి, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ జంబులదిన్నె మామిళ్ల సుధాకర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మాట్లాడుతూ దుర్వేసుల నాగేంద్ర కుటుంబానికి వారి కుటుంబ సమస్యలు అన్ని తీర్చుకోపోలేకపోయినా పవన్ కళ్యాణ్ అందించినటువంటి 5లక్షల రూపాయలు బీమా వారి పిల్లలకి ఎంతో కొంత ఉపయోగపడుతుందన్నారు. జూన్‌లో జరగబోయే క్రియాశీల సభ్యత్వం ప్రతి ఒక్క అభిమాని, జనసైనికులు తీసుకొని పార్టీకి మరియు మీ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరు జనసేన సభ్యత్వం తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, సజ్జల నాగేంద్ర, ఆవుల జగదీష్, చైతన్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈ నెల 11న కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని బాష మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో షర్మిల పర్యటనల్లో భాగంగా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు 90 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సిద్ధలింగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకటరామి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీ ఏ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీ చేసిన సబ్సిడీ విత్తనాలు నాణ్యత లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కైనా పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు నాణ్యమైన విత్తనాలను 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు నెట్టికంటయ్య, గుండు బాష, మాదన్న, మద్దిలేటి, హనుమన్న పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు: కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, సీపీఐ కమిటీ సభ్యులు రాజు, మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర, సీనియర్ నాయకులు ఇస్మాయిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ హాజరయ్యారు. సీనియర్ నాయకులు ఇస్మాయిల్ ఇంటి నుండి ర్యాలీగా వచ్చి బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఇస్మాయిల్ ఆవిష్కరించారు. నాయకులు గోపాల్, ఇర్ఫాన్ పటేల్, నాగేంద్ర, నాగేష్, షేక్షావలి, రాజు, హనుమంతు పాల్గొన్నారు.

దీపారాధనకు నూనె విరాళం

విశాలాంధ్ర-గూడూరు: పట్టణ కేంద్రంలోని శ్రీ తిమ్మగురుడు స్వామి ఆలయానికి దీపారాధన కోసం గూడూరుకు చెందిన భక్తులు 30 లీటర్ల పూజ నూనెను విరాళంగా అంద జేశారు. సోమవారం తిమ్మ గురుడు స్వామి ఆలయంలో పట్టణానికి చెందిన భక్తులు పూసల ఎల్లప్ప కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు నూనెను అందజేసి తిమ్మగురుడు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. విరాళాలు అందజేసిన భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కోఆప్షన్ సభ్యులు, ఆలయ మాజీ చైర్మన్ పుట్టపాశం రామాంజనేయులు, ఎస్ఈ భాస్కర్, సింగాని రాముడు, పి.కృష్ణ, గిడ్డయ్య, ఆలయ పూజారులు పరమేశు, నూనె విరాళ దాతలు మద్దిలేటి, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగెలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని: పట్టణంలో రైల్వే గేట్ పక్కనున్న సాయి నగర్ కాలనీలో నిరుపేద కుటుంబాలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్నారని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలం చెందారని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బెల్దర్ రాముడు అధికారులపై మండిపడ్డారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాటికి విద్యుత్ తీగలు అమర్చడంలో విద్యుత్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చెందారని ఇంటి అవసరాల కొరకు కరెంటు మీటర్ కావాలంటే దాదాపు 100 మీటర్ల వరకు సర్వీస్ వైర్ తీసుకుని అక్కడక్కడ కర్రల సహాయముతో విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారని, రాబోయే రోజులలో అధిక వర్షాల వల్ల అధిక ఈదురుగాలుల వల్ల సర్వీస్ వైర్లు తెగి అక్కడ నివసిస్తున్న ప్రజలకు ప్రాణనష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వినత పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోపాల్ ఈరమ్మ రేణుకమ్మ లక్ష్మి ముత్యాలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఉచిత విద్య దరఖాస్తుల గురించి తెలపాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్లు కల్పించాలని జిల్లా విద్యాధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనలకు అనుగుణంగా సీట్లు కేటాయించాలన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వివరాలను ఎప్పటికప్పుడే తెలియజేయాల్సిందేనన్నారు. ఉచిత విద్యకు దరఖాస్తులు ప్రారంభం అయిన నేపథ్యంలో జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు విద్యాహక్కు చట్టం నిర్దేశించిన విధంగా ప్రైవేటు అన్ఎయిడెడ్ పాఠశాలలలో, 2025-26 విద్యా సంవత్సరానికి, 1వ తరగతిలో ఉచిత ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్ రిజిస్ట్రేషన్‌లు మే 2 నుండి ప్రారంభం అయ్యాయన్నారు. ఈ ప్రక్రియ ఈ నెల 19 వరకు కొనసాగుతుంది. ప్రారంభం రోజున ఆశించిన మేరకు విద్యా ర్థుల నుంచి రిజిస్ట్రేషన్ జరుగలేదని, జిల్లా వ్యాప్తంగా ఉన్న మండ లాల ఎంఈఓలు పర్యవేక్షణాధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

రేపు ఆదోని ఎమ్మెల్యే రాంపల్లికి రాక

విశాలాంధ్ర - తుగ్గలి: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి బుధవారం రాంపల్లి గ్రామానికి వస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు చక్రాల టైలర్ లక్ష్మన్న తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో 30 కుటుంబాలు బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవుతున్నట్లు తెలిపారు.